


## చారిత్రక ఎర్రకోట బంద్



**న్యూఢిల్లీ, తొలి వెలుగు**

ఆగస్టు 15 నాడు భారీ పేలుళ్లకు ఉగ్రమూకలు ప్లాన్ చేశాయా..? అంతకంటే ముందు ఆగస్టు 5 నాటికే అల్లర్లు చెలరేగేలా వ్యూహం పన్నాయా..? తాజా పరిస్థితులు చూస్తుంటే నిజమనే అనిపిస్తుంది.

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**


# తొలి వెలుగు

గురువారం, 22 జులై 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


# బంధా.. రాబందా!

● దళితులపై కపటప్రేమ...





దళితుడినే సీఎం చేస్తా అన్నాడు... నాడు డిప్యూటీ సీఎంను సైతం తీసేశాడు.. దళిత సాధికారత అంటాడు... అధికారులు వీఆర్ఎస్ తీసుకునేదాకా వదలడు.. తెలంగాణ జాతిపిత అంటే మురిసిపోతాడు... దళిత బిడ్డల ఆత్మహత్యలకు మాత్రం చలించడు... దళిత బంధు అని గొప్పగా చెప్తాడు... కేసులు, లాకప్ డెత్ లపై నోరు మెదపడు... వేలల్లో ఒక దళితుడికి సాయం చేస్తాడు.. ఓట్ల ముచ్చట తీరగానే... గాయబ్ అవుతాడు.. ఎన్నికలప్పుడే సారు దళితరాగం... ఆ తర్వాత... ఫాంహౌజే లోకం... సారూ...! ఇంతకీ మీరు...! దళిత... బంధా..! రాబందా..!

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

# యుద్ధం



## ఆత్మగౌరవం Vs బానిసత్వం



- **ఉద్యమ సమయంలో నీతులు**
- **సీఎం అయ్యాక ప్రజాస్వామ్యానికి తూట్లు**
- **సారూ.. ఎంగిలి కూడుకెందుకు ఆశపడుతున్నావ్..**
- **పసిప్రాయం నుంచే పోరుబాట పట్టా..**
- **నీ దొరతనంపైనే నా పోరాటం**
- **కేసీఆర్ పై ఈటల మాటల తూటాలు**

**హైదరాబాద్ ప్రతినిధి, జులై21(తొలివెలుగు):**

ఆత్మగౌరవ నినాదంతో పాదయాత్రకు శ్రీకారం చుట్టిన బీజేపీ నేత ఈటల రాజేందర్ అడుగడుగునా కేసీఆర్‌పై విమర్శల బాణాలు వదులుతున్నారు. ఈ ఎన్నిక ఆత్మగౌరవానికి, బానిసత్వానికి మధ్య జరుగుతోందని పదేపదే ప్రస్తావిస్తున్నారు. అందరూ తనకు బానిసలుగా ఉండాలని అనుకుంటున్న కేసీఆర్ దొరల పోకడలపై పోరాటం చేద్దామని ప్రజలకు పిలుపునిస్తున్నారు. పదునైన పదాలతో కేసీఆర్‌ను టార్గెట్ చేస్తూ తన ప్రసంగాలను కొనసాగిస్తున్నారు. ఎవరికీ భయ పడేది లేదని చిన్ననాటి నుండే పోరుబాటలో ప్రయాణం చేసిన వాడినని గుర్తు చేస్తున్నారుఈటల. ఆకలి నైనా భరిస్తా..ఆత్మగౌరవాన్ని వదులుకోను అంటూ ఆయన చేస్తున్న ప్రసంగాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీలు..ఇలా కేసీఆర్ ఎవరికీ విలువ ఇవ్వడంటూ... బానిసల్లా చూస్తాడంటూ వివరించే ప్రయత్నం చేస్తున్నారు.

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**

# ట్రాప్‌లో పడొద్దు

● ఆర్ఎస్ఎస్

**న్యూఢిల్లీ, తొలి వెలుగు**



కేంద్ర ప్రభుత్వం తీసు కొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్సీ) మతంతో ముడిపడి ఉన్న అంశాలు ఏమాత్రం కావని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. హిందూ–ముస్లింల మధ్య గీతలు గీసేందుకే ఈ చట్టాలు అంటూ జరుగు తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. ముస్లిం జనాభాను తగ్గిం చేందుకు కేంద్రం వీటిని తీసుకొస్తోందన్న వాదనలను ఆయన తప్పుబట్టారు. డాక్టర్ నాని గోపాల్ మహంత రాసిన “సీఏఏ, ఎన్ఆర్సి చర్చ” పుస్తకాన్ని అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మతో కలసి ఆయనఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఏఏ, ఎన్ఆర్సీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## 1000 మంది
# పోటీ!

హుజూరాబాద్ బరిలో..

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**

https://tolivelugu.com/

ఇక మరో
# బాదుడు

కదులుతున్న ఎల్ఆర్ఎస్ ఫైల్స్

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**

https://tolivelugu.com/

# బాసుల బదిలీలెప్పుడు!

**హైదరాబాద్ ప్రతినిధి, జులై21(తొలివెలుగు):**




తెలంగాణలో పోలీసు బాసుల బదిలీలు ఎప్పుడెప్పుడా అని కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. ఐదేళ్లయినా కదలని పోలీస్ బాస్ లు అధికార పార్టీకి జీ హుజూర్ కావడమేనని విమర్శలు వస్తున్నాయి. చట్టాన్ని తమ వేలుకు తొడిగిన రింగ్ లా భావించటం వల్లే బదిలీలపై నీలినీడలు కమ్ముకున్నాయని డిపార్ట్ మెంట్ లోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రమోషన్స్ వచ్చినా పాత క్యాడర్ లోనే పని చేయాల్సి వస్తుందని మరికొంత మంది అధికారులు మదనపడుతున్నారు. తెలంగాణలో ఐదేళ్లుగా జాడలేని ఐపీఎస్ ల బదిలీలపై వింత పరిస్థితి నెలకొంది. ఒకే పోస్టులో రెండేళ్ల నుంచి మూడేళ్లలో బదిలీ చేయాలని రూల్స్ చెబుతుంటే నాలుగైదేళ్లుగా ఒకే చోట కమీషనర్లు, ఎస్పీలు కొనసాగుతున్నారు.

# మరియమ్మ లాకప్‌డెత్..

● ముగ్గురు పోలీసులపై వేటు

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

# నటితో నగ్నంగా ఆడిషన్?



**- వివరాలు వెబ్‌సైట్‌లో..**

https://tolivelugu.com/

## మిషన్ భగీరథ..
# కంచికేనా కథ!

**హైదరాబాద్, జులై21(తొలివెలుగు):**



కేసీఆర్ మానస పుత్రిక మిషన్ భగీ రథ పథకంభవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది.

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

# కుట్రలు- కుతంత్రాలు

## హుజూరా‘వార్’లో.. టీఆర్ఎస్ అడ్డదారులు

- **గులాబీ టెంట్‌లో గుబులు**
- **కోట్లు కుమ్మరిస్తున్నా టెన్షన్ టెన్షన్**
- **ఈటల పాదయాత్రకు అడ్డంకులు**
- **ఇది ఓటమి భయం కాదా..?**
- **కేసులు.. నిర్బంధాలు**
- **పాదయాత్ర ప్రాంతాల్లో కరెంటు కట్**






**హైదరాబాద్ ప్రతినిధి, జులై21(తొలివెలుగు):**

ఓవైపు ఆర్థిక నిర్బంధం... మరో వైపు కేసులు... ప్రజల్లోకి పాదయాత్రగావెళ్తున్నారన్న ఉద్దేశం తో యాత్రకు ఆటంకాలు. ఇవి మాజీ మంత్రి ఈటల విషయంలో టీఆర్ఎస్ అనుసరిస్తున్న విధానం అన్న అభిప్రాయం వ్యక్తం అవు తుంది. భూ ఆక్రమణల పేరుతో కేసులు పెట్టి ఆర్థికంగా అణిచివేసే కుట్ర చేస్తూనే... హుజురాబాద్ లో పాదయాత్ర చేస్తున్న ఈటలకు తీవ్ర ఆటంకాలు సృష్టిస్తున్నారని స్థానిక నేతలు మండి పడుతున్నారు. రాజీనామా చేసిన తర్వాత టీ.ఆర్.ఎస్. పార్టీ ఆ పార్టీ లీడర్లనే ఇప్పటి వరకు 40 కోట్లు ఖర్చు చేసి సంతలో పశువులను కొనుగోలు చేసినట్లు ఆరోపణలు వినిపించాయి. అయితే... గ్రౌండ్ నుండి వస్తున్న సర్వేలు మాత్రం నాయకులు వెళ్లారంతే... జనం ఈటలతోనే ఉన్నారన్న రిపోర్ట్స్ రావటంతో కొత్త పథకాలతో హంగామా చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే అక్కడున్నవేల పద్మశాలి ఓట్ల కోసం ఎల్. రమణను పార్టీలోకి తీసుకోగా, 48వేల దళిత ఓట్ల కోసం దళిత బంధు అంటూ కొత్త రాగం ఎత్తుకున్నారని మండిపడుతున్నారు.

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**

## ఆర్ఎస్ ప్రవీణ్‌పై
# కేసు

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**

https://tolivelugu.com/

## దళితుల ఆయుర్దాయం
# తక్కువా!

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**

https://tolivelugu.com/

## నిండు గర్భిణీ అడ్డంగా వాగు!

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**

https://tolivelugu.com/

# బరాబర్ చేస్తా..

● ఓట్ల కోసమే..!

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**